06ATP27_06ATP27.qxd 27-09-2023 PM 10:28 Page 1



# పోస్టుకార్డుల ఉద్యమానికి మహిళల స్పందన భేష్

## - బారులు తీరిన మహిళలు



పోస్ట్ ఆఫీసు వద్ద పోస్టు కార్డులతో బారులు తీరిన మహిళలు

ధర్మవరం టౌన్; సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును నిరసిస్తూ మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ అనుచరవర్గం నిర్వహిస్తున్న పోస్టుకార్డుల ఉద్యమం ఉత్సాహంతో సాగుతోంది. చంద్రబాబుకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్రపతి దృష్టికి తెచ్చేందుకు ఈ ఉద్యమం 9 రోజుల నుండి కొనసాగుతోంది. ఇందులో భాగంగా బుధవారం ధర్మవరం పట్టణంలోని 13వ వార్డు పరిధిలో ఈ ఉద్యమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి పోస్టు కార్డులను అందజేస్తూ చంద్రబాబుకు మద్దతు ఇవ్వాలని కోరారు.



ర్యాలీగా వస్తున్న మహిళలు

పెద్దసంఖ్యలో జనం ముందుకువచ్చి పోస్టుకార్డులు రాసి చంద్రబాబు అరెస్టును నిరసించారు. ముఖ్యంగా మహిళలు స్వచ్ఛందంగా వచ్చి పోస్టుకార్డులను రాసేందుకు బారులు తీరారు. స్థానిక పోస్టాఫీసుకు ర్యాలీగా వెళ్ళి కార్డులను పోస్టు బాక్స్‌లో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబుపై రాష్ట్రప్రభుత్వం కక్షకట్టి జైలుకు పంపిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ చర్యలను తప్పుపడుతూ వారు వైసిపి వ్యతిరేక నినాదాలు చేశారు. చంద్రబాబునాయుడుకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ లక్ష పోస్టు కార్డుల ద్వారా రాష్ట్రపతికి సమాచారం పంపనున్నట్లు వారు తెలిపారు. అక్రమకేసులను బనాయించి చంద్రబాబును జైలుకు పంపిన రాష్ట్ర ప్రభుత్వంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కార్డులను పంపుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబుపై కక్షపూరితంగా వ్యవహరిస్తున్న విధానాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకపోతామని తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు వెళ్ళి పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని నిర్వాహకులు తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులపై కక్ష సాధింపు చర్యలు చేపట్టారని వారు వాపోయారు. ముఖ్యమంత్రి డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అబాసుపాలు చేసి ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్నారని వారు వాపోయారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్దసంఖ్యలో జనం పాల్గొన్నారు.

## నా భూమి.. నాదేశంపై ర్యాలీ

అగళి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

అగళి కెజిబివి విద్యార్థినీలు పాఠశాల నుంచి అగళి పుర వీధుల గుండా నా భూమి-నాదేశంపై ర్యాలీ నిర్వహించారు. చంద్రయాన్ విజయవంతమైన విషయాన్ని ప్లకార్డుల ద్వారా ప్రదర్శించడంతోపాటు వివిధ దేశ నాయకుల వేషధారణతో ర్యాలీ నిర్వహించి ప్రజలను ఆకట్టుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిరవహిస్తే ప్రజల్లో చైతన్యం వస్తుందని ఎస్ఓ నాగరత్న తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి, ధనలక్ష్మి, రేణుక, వాణి, కరుణ, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## చెత్తలేని భారతదేశాన్ని నిర్మిద్దాం



స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

అగళి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెత్తలేని భారతదేశాన్ని నిర్మించాలన్న సంకల్పం పూనారు. అందులో భాగంగా ఈఓఆర్డి పద్మ, పంచాయితీ కార్యదర్శి రంగనాథ్, స్వచ్ఛత ఉద్యోగి వెంకటేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లో శుభ్రత చేయించారు. మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్‌ను చల్లడంతోపాటు శంకరేశ్వరస్వామి దేవాలయం వద్ద కూడా శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని ఇలాంటి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## బోర్‌వెల్ లారీ ఢీకొని ద్విచక్రవాహన చోదకుడికి తీవ్ర గాయాలు

### - పరిస్థితి ఆందోళనకరం, జిల్లా కేంద్రానికి తరలింపు

ఉరవకొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



తీవ్రంగా గాయపడిన ఎర్రిస్వామి

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామ సమీపంలోని హంద్రీనీవా కాలువవద్ద బుధవారం రాత్రి బోర్‌వెల్ లారీ ఢీకొనడంతో పట్టణంలోని డ్రైవర్స్ కాలనీకు చెందిన ద్విచక్రవాహన చోదకుడు ఎర్రిస్వామి తీవ్రంగా గాయపడ్డారు. ఎర్రిస్వామి ఉరవకొండ నుండి అనంతపురంకు ద్విచక్రవాహనంలో వెళుతుండగా అనంతపురం వైపునుండి వస్తున్న బోర్‌వెల్ వాహనం అతన్ని ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడిన అతన్ని 108లో ఉరవకొండ ఆసుపత్రికి తరలించగా ఇక్కడ ప్రాధమిక చికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లాకేంద్ర ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై ఆరా తీస్తున్నారు.

## గవిమఠం హుండీ ఆదాయం రూ.61,932

### -202 రోజులకు సమకూరిన వైనం



గవిమఠంలో హుండీను లెక్కింపు నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ప్రసిద్ధ గవిమఠ సంస్థానంలోగల ఆలయాల హుండీ ఆదాయం 61,932 రూపాయలు సమకూరింది. బుధవారం మఠం సహాయ కమీషనర్, మేనేజర్ కె.చిట్టెమ్మ ఆధ్వర్యంలో దేవాదాయశాఖ డివిజినల్ ఇన్‌స్పెక్టర్ కె.రాణి పర్యవేక్షణలో గవిసిద్దేశ్వరస్వామి, కంకణ మంటపం, కరిబసవస్వామి జీవ సమాధివద్దగల మూడు హుండీలను తెరిచి భక్తులు గడిచిన 202 రోజుల్లో భక్తులు సమర్పించిన కానుకలను లెక్కించారు. ఈ కార్యక్రమంలో గవిమఠం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా నీలకంఠేశ్వరస్వామి ఆలయం, సంక్షేమ భవనం నిర్మాణాల భూమిపూజ

-హాజరైన కుర్ని కుల గురువు నీలకంఠస్వామి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి -రూ.50వేల విరాళం ప్రకటించి సంపూర్ణ సహకారం అందిస్తామన్న యువనేత వై.ప్రణయ్‌రెడ్డి



నీలకంఠేశ్వరస్వామి ఆలయం, సంక్షేమ భవనం నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న కుర్నికుల గురువు నీలకంఠస్వామి, మాజీ ఎంపీ బుట్టా రేణుక, వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

పట్టణంలో నీలకంఠేశ్వరస్వామి ఆలయం, సంక్షేమ భవనం నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. స్థానిక కణేకల్లు రోడ్డులో కుర్ని కులానికి మేజర్ గ్రామ పంచాయతీ కేటాయించిన 20 సెంట్ల పబ్లిక్ పర్పస్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ బుట్టా రేణుక

స్థలంలో కుర్ని కుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్మించతలపెట్టిన నీలకంఠేశ్వరస్వామి ఆలయం, సంక్షేమ భవన నిర్మాణాలకు కుర్ని కుల పీఠాధిపతి జగద్గురు నీలకంఠస్వామి గదగ్ బటగేరి, కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు బుట్టా రేణుక, వైసీపీ యువజన విభాగం జోనల్ ఛైర్మెన్ వై.ప్రణయ్‌రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై శాస్త్రోక్తంగా జరిగిన కార్యక్రమంలో భూమిపూజచేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ చేనేతలో ఎన్ని కులాలు ఉన్నా అందరూ ఐకమత్యంతో ఉండి అభివృద్ధి సాధించాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయిన తరువాత చేనేత కులాలకు ప్రత్యేకించి కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం, నేతన్న నేస్తం పథకం ద్వారా ఏడాదికి 24వేల రూపాయల ఆర్థిక సాయం అందిస్తూ అభివృద్ధికి తోడ్పాటునందిస్తున్నారన్నారు. మరోమారు వైసీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకోవాలని పిలుపునిచ్చారు. యువనేత వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కుర్ని కులస్థులు స్థలం కావాలని అడుగుతూ ఉన్నారని అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి చొరవతో దాదాపు 1.5 కోట్ల రూపాయలు విలువచేసే స్థలాన్ని కేటాయించడం జరిగిందన్నారు. అడిగిన కులస్థులందరికీ స్థలాలు ఇస్తామన్నారు. ఆలయం, కుర్నికుల సంక్షేమ భవనం నిర్మాణానికి తమ వంతుగా 50వేల రూపాయలు విరాళం అందిస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులను సంఘం ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, టౌన్ బ్యాంక్ అధ్యక్షులు సాదు కుళ్లాయిస్వామి, ఉపాధ్యక్షులు చంగల మహేష్, కమ్మ, కురుబ, ఎంబీసీ కార్పొరేషన్ల రాష్ట్ర డైరెక్టర్లు బి.తేజోనాథ్, కె.గోవిందు, జోగి వెంకటేష్, వార్డు సభ్యుడు వశికేరి మల్లికార్జున, వైసీపీ నాయకులు ఏ.సి.ఎర్రిస్వామి, యం.అశోక్‌కుమార్, మూలగిరిపల్లి ఓబన్న, పామిడి సలీమ్, యం.బసవరాజు తదితరులు, కుర్నికుల సంక్షేమ సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

# చంద్రబాబు కడిగి ముత్యంలా బయటకు వస్తారు..!

- 15వ రోజు రిలే నిరాహార దీక్షల్లో టీడీపీ చేనేత విభాగం
- ఉరగాద్రి ఆలయంలో ప్రత్యేక పూజలు, భారీ ప్రదర్శన



15వ రోజు రిలే నిరాహార దీక్షల్లో నూలు వడికే రాట్నాలతో పాల్గొన్న చేనేతలు

ఉరవకొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలుగుదేశం పార్టీ చేనేత నాయకులు అన్నారు. "బాబు గారికి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం" అన్న నినాదంతో నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలో కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 15వ రోజు టీడీపీ చేనేత విభాగం ఆధ్వర్యంలో కొనసాగాయి. అంతకుముందు స్థానిక ఉరగాద్రి చౌడేశ్వరి



పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహిస్తున్న దృశ్యం

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టణంలో భారీ ప్రదర్శన చేసి నూలు ఒడికే రాట్నాలతో చేనేతలు రిలే దీక్షల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జగన్ కక్షపూరిత కుట్ర రాజకీయాలను ప్రజలు అసహ్యించుకొంటున్నారని విమర్శించారు. 16 నెలలు జైల్లో ఉండివచ్చిన జగన్ చంద్రబాబును అక్రమంగా కేసులో ఇరిచించి అరెస్టు చేయించి ఆనందం పొందుతున్నాడని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా రాష్ట్ర ప్రజలు వైసీపీకు గట్టిగా గుణపాఠం చెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. 42 సంవత్సరాల రాజకీయ చరిత్రలో మచ్చలేని నాయకుడిగా ఉన్న చంద్రబాబునాయుడిపై జగన్ అక్రమంగా అవినీతి కేసు పెట్టించాడని వాపోయారు. 32 కేసుల్లో నిందితుడిగావున్న ఆర్థిక నేరస్థుడు జగన్ దర్జాగా బయట తిరుగుతుంటే చంద్రబాబును జైలులో పెట్టడం దారుణమన్నారు. తమ నాయకుడు బయటకు వచ్చేంతవరకు ఉద్యమాలు ఆగవని మరింత ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చేనేత నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పెద్దకోట్ల రాజేష్, చందా రాము, వేల్పుల శ్రీనివాసులు, పెద్దకోట్ల శ్రీనివాసులు, పల్లా నరసింహులు, సైదం వెంకటేష్, బీరే శేఖర్, శంకర సుదర్శన్, శంకరపు ప్రభాకర్, పల్లా హరినాథ్, సిరుమాళ్ల వీరేష్, చంగల అమరేష్, నిమ్మల ప్రసాద్, చంగల కాశీ, ముక్తాపురం శివ, చిట్టా రఘు, మహిళలతోపాటు పార్టీ సీనియర్ నాయకులు ఎన్.విజయభాస్కర్, మోపిడి గోవిందు, వి.సుంకరత్నమ్మ, సోమశేఖర్‌నాయుడు, చాబాల ఎర్రిస్వామి, సుంకన్న, వరప్రసాద్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ వైద్యశిబిరం

పుట్టపర్తి రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పుట్టపర్తిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మెడికల్ ఆఫీసర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఇఓ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ వైద్యశిబిరం నందు 40 మంది పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకోగా, వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజనీకాంత్ రెడ్డి,పి.వి.రమణారెడ్డి, సి.నాగభూషణం, రాజగోపాల్, సుధారాణి, రాధారాణి, కృష్ణమ్మ, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

# కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాను విజయవంతం చేయండి

## - ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్

రామగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యా రంగం తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేయబడింది. గతంలో ఎన్నడూ ఎదుర్కొనని విపత్కర పరిస్థితులను నేడు ఎదుర్కొంటున్నది, సాంకేతిక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు భ్రమలు కల్పిస్తూ మరోపక్క ప్రభుత్వ విద్యా రంగ పునాదులను బలహీనపరుస్తూ క్రమంగా ప్రభుత్వ విద్యా రంగ బాధ్యతల నుంచి తప్పించుకుని ప్రైవేట్ రంగానికి విద్యను అప్పగించేందుకు వడివడి అడుగులు వేస్తోంది. స్వేచ్ఛగా, సృజనాత్మకంగా, ప్రశాంతంగా సాగాల్సిన విద్యాబోధన సైతం తీవ్ర ఒత్తిడి పాలు చేస్తోంది. అనేక రకాలైన యాప్‌ల భారంతో ఒక విధానం వెంట మరొక విధానం, ఒక పథకం వెంట మరో పథకం, ఒక ఆదేశం వెంట మరో ఆదేశం ఇలా ఉరుకులు పరుగులతో విద్యార్థులు ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జీవో నెంబర్ 117 విద్యారంగానికి తీవ్ర విఘాతం కలిగిస్తుంది. దీని వల్ల వేలాదిగా ఉపాధ్యాయ పోస్టులురద్దు కాబడి రాష్ట్రంలో 12,386 ఏకోపాధ్యాయ పాఠశాలలుగా మారాయని ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్ పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 30న పుట్టపర్తి కలెక్టర్ క ఆర్యాలయం ఎదుట జరిగే ధర్నా కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉత్తమ అధ్యాపకునికి సన్మానం



ఉత్తమ అధ్యాపకున్ని సన్మానిస్తున్న దృశ్యం

రామగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రామగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పని చేస్తున్న సివిక్స్ అధ్యాపకుడు నాగభూషణ ఉత్తమ అధ్యాపకునిగా ఈ నెల 5వ తేదిన అవార్డు అందుకున్నారు. దీంతో బుధవారం కళాశాలలో అధ్యాపక బృందం విద్యార్థులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉత్తమ అధ్యాపకునిగా ఎంపికైన నాగభూషణ మాట్లాడుతూ.. విద్యార్థులకు సులభశైలిలో బోధించడం వంటి అంశాలను ప్రభుత్వం గుర్తించి ఈ అవార్డు ఇచ్చిందన్నారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు కుంటిమద్ది విద్యార్థుల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

రామగిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

26వ తేదిన ఆర్ట్స్ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఎపి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీల ఎంపికను నిర్వహించారు. హ్యాండ్‌బాల్, హాకీ క్రీడలో కుంటిమద్ది ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. హాకీ అండర్-14లో బి.మీనాక్షి, ఎ.శివప్రసాద్, జి.సాత్విక్, జి.హేమసాయి ఎంపికయ్యారు. యు-17 హాకీలో కె.శృతి, హ్యాండ్‌బాల్ యు-14లో జి.సౌమ్య ఎంపికయ్యారు. వీరి ఎంపిక పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయుడు, పాఠశాల సిబ్బంది, గ్రామస్తులు హరషం వ్యక్తం చేశారు.

## రాష్ట్ర కబడ్డీ జట్టుకు ప్రభుత్వ ఆదర్శ పాఠశాల విద్యార్థిని సావిత్రి

ఉరవకొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికైన ఆర్.సావిత్రి

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ ఆదర్శ పాఠశాల, కళాశాలలో మోదటి సంవత్సరం సీఈసీ చదువుతున్న ఆర్.సావిత్రి అనే విద్యార్థిని రాష్ట్ర కబడ్డీ జట్టుకు ఎంపికైందని ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి బుధవారం తెలిపారు. మంగళవారం అనంతపురంలోని అశోక్‌నగర్‌లోగల ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ఆర్.సావిత్రిను సెలెక్టర్లు రాష్ట్ర జట్టుకు ఎంపిక చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని ఆర్.సావిత్రిను అభినందించిన ప్రిన్సిపాల్ డి.ప్రశస్తకుమారి ఆమె రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.

## స్వచ్ఛత హి సేవ స్పెషల్ డ్రైవ్

### - మూగబసవన్న కట్ట నుండి శాంతినగర్ వరకు పరిశుభ్రత చర్యలు



స్వచ్ఛతహి సేవ అవగాహన ర్యాలీ సందర్భంగా మాట్లాడుతున్న ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్

ఉరవకొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో స్వచ్ఛతహి సేవ స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. స్థానిక మూగబసవన్న కట్ట నుండి పాత బళ్లారి రోడ్డు గుండా శాంతినగర్ వరకు అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా మురుగునీటి కాలువలను శుభ్రం చేయించి, రోడ్లలో చెత్త చెదారాన్ని తొలగించి పొడి సున్నం చల్లించడంతోపాటు హ్యాండ్ స్ప్రేయర్లతో అబేట్‌మందును పిచికారిచేయించారు. ఈసందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులుమాట్లాడుతూ పరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవడంద్వారా రోగాలు దరిచేరవన్నారు. ముఖ్యంగా దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, బోదకాలవ్యాధులు వస్తాయనిదోమలు అభివృద్ధిచెందకుండా చూసుకోవడం అందరిబాధ్యతన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ యం.డి.అమృత్‌రాజ్, సర్పంచ్ మీనుగ లలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీపీ చందాచంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి. పార్వతమ్మ, ఈఓఆర్‌డీ పి.చంద్రమౌళి, పంచాయతి కార్యదర్శి ఎ.గౌస్ సాహెబ్, మలేరియా సబ్‌యూనిట్ అధికారి కోదండ రాముడు, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ ప్రకాష్‌గౌడ్, వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు యం.బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలియజేసే హక్కు లేదా..?

## - తేదేపా రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత



విలేకరులతో మాట్లాడతున్న సవిత

పెనుకొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసన తెలియజేసే హక్కు లేదా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత ప్రశ్నించారు. టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ శాంతియుతంగా చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు దౌర్జన్యంగా భగ్నం చెయ్యడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. బుధవారం ఆమె స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. శాంతియుతంగా దీక్ష చేపడితే అరెస్టు చేయడం సమంజమేనా అన్నారు. చంద్రబాబునాయుడుపై ఎన్ని కేసులు మన ఇచ్చిన కడిగిన ముత్యాల బయటికి వస్తారని ఆమె అన్నారు. మా నాయకులపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఆమరణ నిరాహార దీక్షకు పెద్ద ఎత్తున పాల్గొని సంఘీభావం తెలిపిన నియజకవర్గ తెలుగుదేశం, జనసేన, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడదాకులపల్లి మాజీ సర్పంచు ప్రసాద్, మాగే చెరువు సర్పంచు ప్రసాద్, మాగే చెరువు సర్పంచు నరసింహులు, త్రివేంద్ర నాయుడు, బాబుల్‌రెడ్డి, నిసార్, సనా ఉల్లా, బాలాజీ నాయక్ ప్రకాష్, వాసుదేవరెడ్డి, సానిపల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసదుద్దీన్ ఒవైసి నోరు అదుపులో పెట్టుకో..?

### - సత్యసాయి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్

మడకశిర టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

గత నాలుగు సంవత్సరాల నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని ముస్లింలపై జరిగిన హత్యలు, అత్యాచారాల గురించి మాట్లాడకుండా వారిని పరామర్శించకుండా ఈ రోజు మీరు చంద్రబాబు జైల్లో హాయిగా ఉన్నాడని వ్యంగ్యంగా మాట్లాడటం అత్యంత దురదృష్టకరం. మీ యజమానులు అయిన జగన్‌రెడ్డి, కెసిఆర్ ఆర్డర్ జారీ చేశారా ఇలా మాట్లాడమని..? ఆంధ్ర రాష్ట్ర ముస్లింలు ఈ రోజే మీకెందుకు గుర్తొచ్చారు.. ఇంత కాలం మీరు ఏమయ్యారు..? ఒకటి మాత్రం గుర్తుంచుకోండి అసదుద్దీన గత నాలుగున్నర సంవత్సరాల నుంచి అబ్దుల్ సలాం కుటుంబంతో ఆత్మహత్య చేసుకున్నా, కడపలో మైనార్టీ బాలికపై అత్యాచారం జరిగినా ప్రభుత్వాన్ని ఎందుకు నిలదీయలేదు..? రాష్ట్రంలోని ముస్లింలు సంక్షేమం లేక సంక్షోభంలో కూరుకు పోయినప్పుడు స్పందించని మీరు ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చే ప్యాకేజీ కోసం ఈరోజు చంద్రబాబునాయుడుపై అవాకులు చవాకులు పేలుతున్నారు. మీరు చెబితే అమాయకంగా మీ మాట నమ్మే పరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ ముస్లింలు లేరనేది మీరు గుర్తుంచుకోవాలి. మీరు ఏ పార్టీకి బి-టీమ్‌గా పనిచేస్తున్నారో అందరికీ తెలుసు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ఫయాజ్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు దారుణం

### - టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు జవనడుగు రంగా

గుడిబండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు జవనడుగు రంగా

చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు దారుణమని మడకశిర టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు జవనడుగు రంగా యాదవ్ అన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన పరిపాలనలో రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా నిస్వార్థంగా పనిచేసిన నాయకుడిని అక్రమంగా ఎలాంటి తప్పు లేకపోయిన రాజకీయ కక్షతో అరెస్టు చేయడం దారుణమని, అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్రంలో, దేశంలో ప్రజలు నిరసన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నారాచంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టును ఖండిస్తూ పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారు అని మండి పడ్డారు. మన అధినేత చంద్రబాబు కడిగిన ఆణిముత్యంలా రిమాండ్ నుంచి బయటకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు.

## వైకాపా మండల కన్వీనర్‌గా డీఎల్ఎంజారేగౌడ్

గుడిబండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



డిఎల్ ఎంజారేగౌడ్

ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న వైకాపా మండల అధ్యక్షుల పదవులను ఎట్టకేలకు నియమించారు. ఈ క్రమంలో గుడిబండ వైకాపా మండల కన్వీనర్‌గా డిఎల్ఎంజారేగౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాపై నమ్మకముంచి ఈ పదవి రావడానికి కారణమైన ఎంఎల్ఎ తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని, అలాగే మండలంలోని నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని, ముఖ్యమంత్రిని చేయడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. మండల కన్వీనర్‌గా నియమితులైన డిఎల్ ఎంజారేగౌడ్‌కు వైకాపా నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ కాంట్రాక్టు కార్మికుడి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం

### -పెద్ద మనసును చాటుకున్న వైసీపీ నాయకుడు ఉలిగప్ప

ఉరవకొండ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



సీఐ బి.శేఖర్ సమక్షంలో ఆర్థిక సాయం అందిస్తున్న వైసీపీ నాయకుడు వ్యాసాపురం ఉలిగప్ప

ఉరవకొండ పట్టణానికి చెందిన పక్షవాతానికి గురైన విద్యుత్ కాంట్రాక్టు కార్మికుడు ఎర్రిస్వామి కుటుంబానికి వ్యాసాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు ఉలిగప్ప 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. స్థానిక రూరల్ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో బుధవారం ఆయన సీఐ బి.శేఖర్ సమక్షంలో ఎర్రిస్వామి భార్య సావిత్రమ్మకు నగదును అందించారు. ఎర్రిస్వామి పక్షవాతానికి గురి కావడంతో ఇల్లు గడవటం కష్టంగా మారి పేద కుటుంబం ఇబ్బందులు పడుతోందని తెలుసుకొని ఉలిగప్ప గొప్ప మనసుతో సాయం అందించడంపై సీఐ బి.శేఖర్ అతన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ జి.వన్నప్ప పాల్గొన్నారు.

05ATP27_05ATP27.qxd 28-09-2023 AM 12:10 Page 1



## జిపిఎస్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడం బాధాకరం



నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

కదిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

జిపిఎస్ బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి ఆమోదించడం బాధాకరమైన విషమని పూర్తి స్థాయిలో ఖండిస్తున్నామని యుటిఎఫ్ నాయకులు తెలిపారు. బుధవారం అంబేద్కర్ సర్కిల్‌లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం గురించి ఆలోచించకుండా, నిర్లక్ష్య వైఖరితో నాలుగున్నర సంవత్సరాలుగా ఓపిఎస్‌ను అమలు చేస్తామని తెలిపిన ప్రభుత్వం ఏక పక్షంగా వ్యవహరించి జిపిఎస్‌ను తీసుకురావడం తగదన్నారు. గత కొన్ని రోజులుగా ఉద్యోగ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా అసెం బ్లీలో జిపిఎస్ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించడం పట్ల ఖండిస్తు న్నామన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకుని ఓపిఎస్‌ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు శ్రీనివాసులు, సుబ్బారెడ్డి, మల్లికార్జున, ఖాజాముద్దీన్, ఆనంద్, రవివర్ధన్‌రెడ్డి, మల్లికార్జున, వెంకటరమణనాయక్, నజీరుల్లా, ఖాదర్‌బాషా, ప్రసాద్, ఆజాంబాషా, నాగరాజు, మహబూబ్ బాషా, బ్రహ్మేంద్ర, సునీల్, కుమార్, సుధాకర్, శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 3వ విడత డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం

కదిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో 3వ విడత డిగ్రీ అడిమీషన్ల ప్రక్రియ ప్రారంభం అయిందని, ఈ నెల 29 వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని, కళాశాల ప్రిన్సిపాల్ డా.స్మిత తెలిపారు. బుధవారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ద్విచక్రవాహనాన్ని ఢీకొన్న ఐచర్ మహిళ మృతి

తనకల్లు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మృతి చెందిన తిమ్మమ్మ(45)

మండలంలోని కొక్కంటి క్రాస్ వద్ద గోవిందు వారి పల్లి సమీపంలో ద్విచక్రవాహనాన్ని ఐచర్ ఢీకొనడంతో మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. నంబులపూలకుంట మండలం యదలవాండ్లపల్లి గ్రామానికి చెందిన నరసింహులు భార్య తిమ్మమ్మ(45) పని నిమిత్తం కొక్కంటి క్రాస్‌కు ద్విచక్ర వాహనంలో వెళ్లి తిరిగి స్వగ్రామినికి వెళ్తుండగా ద్విచక్ర వాహనాన్ని ఐచర్ ఢీకొనడంతో ప్రమాదం జరిగిందని నరసింహులుకు స్వల్ప గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టడంతో ఐచర్ వాహనం కర్ణాటకకు చెందినదని పోలీసులు గుర్తించారు. కేసునమోదు చేసి మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం కదిరికి తరలించారు.

## గ్రంథాలయం తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

అమడగూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

అమడగూరు గ్రంథాలయాన్ని బుధవారం అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ సెస్సు వసూలుకు కృషి చేయాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి ఎం.నాగేంద్రకుమార్‌రెడ్డి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

## ప్రార్థనల్లో పాల్గొన్న ఫయాజ్‌బాష



ప్రార్థనల్లో పాల్గొన్న ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా పట్టణం లోని మిలాద్ సెంటర్ వద్ద బుధవారం ఫతేహా ఖాని (చదివింపులు) చేయడం జరిగింది. ఇందు లో వైసిపి నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష పాల్గొన్నారు. ఆయన వెంట తాడిపత్రి సర్ఖజి హయాత్ సాహెబ్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## అరాచక ప్రభుత్వంపై పోరాడాలి

### - మాజీ ఎమ్మెల్యే అత్తారుచాంద్ బాషా



నిరసన వ్యక్తం చేస్తున్న అత్తారు ఛాంద్ బాషా

కదిరి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

రాష్ట్రంలో అరాచక ప్రభుత్వంపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఎమ్మెల్యే అత్తారుచాంద్‌బాషా తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం పాణ్యం నికయోజకవర్గంలో పాణ్యంలో మాజీ శాసనసభ్యులు వెంకటరెడ్డి చరితారెడ్డిలతో కలిసి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆరోపించారు. అక్రమంగా చంద్రబాబును అరెస్టు చేస్తారని విర్శించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై, హెడ్ కానిస్టేబుల్‌కు గుడ్ వర్క్ అవార్డు

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త : 2019లో ఎలక్ట్రికల్ ట్రాన్స్‌ఫార్మర్ల నుండి కాపర్‌వైరును దొంలించిన కేసులో తప్పించుకు తిరగుతున్న ముద్దాయి సాత్వాటి వెంకటరమణను కీలక పాత్ర పోషించి చాకచక్యంగా అరెస్ట్ చేసి జైలుకు పంపినందుకు ఓడీచెరువు ఎసై గోపి, హెడ్ కానిస్టేబుల్ వెంకటరాముడులను అభినందిస్తూ జిల్లా ఎస్పీ ఎస్వీ మాధవర్‌రెడ్డి గుడ్ వర్క్ అవార్డును అందచేశారు. ఎఎస్సైలు రమణారెడ్డి, కిశోర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, కానిస్టేబుల్లు నరేష్, కోలా అంజి, లోకేష్ తదితరులు ఎస్సై, హెడ్‌కానిస్టేబుల్‌కు శుభాకాంక్షలు తెలియచేశారు.



ఎస్సై గోపి

## అక్రమ అరెస్ట్ నిరసనగా జలదీక్ష

ముదిగుబ్బ, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ బుధవారం మండల టిడిపి నాయకులు ముదిగుబ్బ చెరువులో జలదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు గంగమ్మతల్లికి పూజలు చేస్తూ చంద్రబాబు అక్రమ అరెస్ట్ నుండి కడిగిన ముత్యంలా బయటకు రావాలని వారి ఆరోగ్యం బాగుండాలని కోరుతూ జలదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా తుమ్మల మనోహర్ మాట్లాడుతూ సైకో పాలనలో ప్రజలే కాక రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన చంద్రబాబునాయుడు లాంటి నాయకులను కూడా వదలకుండా అక్రమ కేసులు బనాయించి ఆనందాన్ని పొందుతున్నాడన్నారు. రాబోవు రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. 16 నెలలు జైలులో వున్న జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వతకాలం ఊచలు లెక్కపెట్టే రోజు వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ మండల వ్యాప్తంగా పోస్టుకార్డు ఉద్యమం చేపట్టి ప్రతి వీధికి వెళుతున్నామన్నారు. ప్రజలు సానుభూతి కనబరుస్తున్నారని ఇంతటి విజన్ వున్న వ్యక్తిని దురుద్దేశ్యంతో జైలుకు పంపడం జగన్‌రెడ్డికి రోజులు లెక్కపొట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మల మనోహర్, తుమ్మల సూరి, నారాయణస్వామి, గడ్డం మోహన్, రియాజ్‌బాష, జయచంద్ర, సాయి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్యపరీక్షలు



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికులకు బుధవారం మున్సిపల్ కమీషనర్ రవి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగో పాల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించారు. అనంతరం ఎన్విరా ల్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సచివాలయం ఎఎన్ఎంలు కార్మికులకు అవసరమైన మందులను పంపిణీ చేశారు.

## 28వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



కార్యక్రమంలో పాల్గొన్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 28వవార్డులో బుధవారం రెండవ రోజు నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వార్డులో పర్యటిస్తూ ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పట్టపగలే చోరీ

### - 20 తులాల బంగారం, రూ.40 వేలు, ప్రాంసరినోట్లు అపహరణ
### - సంఘటనా స్థలాన్ని పరిశీలించిన డిఎస్‌పి

పుట్లూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలో పట్టపగలే తలుపులు, బీరువాను పగులగొట్టి 20 తులాల బంగారంతో పాటు 40 వేల రూపాయల నగదు, ప్రాంసరినోట్లు చోరీకి గురైన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా వున్నాయి. చంద్రశేఖర్‌రెడ్డి దంపతులు ఇరువురు పులివెందులలో తన బంధువుల శుభకార్యానికి బుధవారం ఉదయం ఇంటికి తాళాలు వేసి మోటర్‌సైకిల్‌పై వెళ్లారు. వారు బయలుదేరిన గంట వ్యవధిలో తన తల్లి ఇంటి వద్దకు వచ్చి పిలవగా ఎవరూ పలకకపోవడంతో ఇంటిలోకి వెళ్లి చూసింది. అయితే బీరువా పగులగొట్టి తలుపులు తెరిచి వుండడంతో అనుమానం వచ్చి వెంటనే స్థానికులతో చంద్రశేఖర్‌రెడ్డికి సమాచారం చేరవేయడంతో వారు మార్గమధ్యంలో నుండి తిరిగి ఇంటికి చేరుకున్నారు. అప్పటికే దొంగలు ఇంటి తలుపులు పగులగొట్టి బీవారులో వున్న బంగారు నగలు, నగదు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి డిఎస్‌పి వెంకటశివారెడ్డి, సిఐ సుబ్రమణ్యం, ఎస్ఐ దిలీప్‌కుమార్ చేరుకుని డాగ్‌స్క్వాడ్ సహాయంతో పరిసరాలను పరిశీలించారు. ఈ విషయం పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పట్ట పగలే దొంగతనం జరగడంతో ప్రజలు నివ్వెరపోతున్నారు. ఈ ఘటన చోటు చేసుకోవడంతో



చోరీ జరిగిన ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డిఎస్‌పి వెంకటశివారెడ్డి

పోలీసులు అన్ని గ్రామాల్లో దండోరా వేయించి ప్రజలు అప్రమత్తంగా వుండాలని ఏదైనా పనుల నిమిత్తం వెళ్లినా, వేరే గ్రామాలకు వెళ్లినా విలువైన వస్తువులు ఇంటిలో వుంచకుండా నమ్మకస్తులకు తెలియచేసి ఇంటి పరిసరాలను గమనించాలని సూచించారు. దర్యాప్తు చేపట్టి నిందితులను ఆదుపులోకి తీసుకుని చర్యలు తీసుకుంటామని ఎస్ఐ దిలీప్‌కుమార్ తెలిపారు.

## కొత్తగా మద్యం దుకాణాలకు అవకాశం ఇవ్వొద్దు

### - ఏఐడీవైఓ, ఏఐకేకేఎంఎస్ సంఘాల కార్యకర్తల ప్రతిఘటన

బళ్లారి, సెప్టెంబర్27, ప్రభాతవార్త ; రాష్ట్రంలో కొత్తగా మద్యం దుకాణాలకు లైసెన్సు ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏఐడీవైఓ, ఏఐకేకేఎంఎస్ సంఘ సంస్థలకు చెందిన వందలాది మంది కార్యకర్తలు ప్రతిఘటన చేపట్టారు. నగరంలోని జిల్లాధికారి కార్యాలయంలో ప్రదర్శన చేపట్టిన కార్యకర్తలు నూతన మద్యం దుకాణాలకు అవకాశం ఇవ్వకూడదంటూ నినాదాలు చేశారు. ప్రతిఘటనకు నేతృత్వం వహించిన ఏఐఎంఎస్ఎస్ జిల్లా అధ్యక్షురాలు ఈశ్వరి మాట్లాడుతూ రాష్ట్రంలో వెయ్యికి పైగా కొత్తగా మద్యం దుకాణాలకు లైసెన్సు ఇవ్వాలని రాష్ట్ర అబ్కారీశాఖ నిర్ణయించడం సరైనదికాదని, సంఘ విద్రోహశక్తులు, కూలీ కార్మికులు కొందరు మద్యానికి బానిసలై కుటుంబాలను నాశనం చేసుకోవాల్సి వస్తుందని ఆరోపించారు.

ఒక అంచనా ప్రకారం ప్రభుత్వం ప్రతి గ్రామ పంచాయతీలో ఒక మద్యం దుకాణం తెరిచేందుకు తీర్మానించిన నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా వెయ్యి మద్యం దుకాణాలు ప్రారంభించేందుకు కసరత్తు ప్రారంభించిందని, దీనిని ఖండిస్తున్నామని తెలిపిన ఆమె, ఒకవైపు పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో నిరుద్యోగంతో, పేదరికంతో మధ్యతరగతి ప్రజలు అష్టకష్టాలు పడుతున్నారని, మరొకవైపు నైతిక విలువలు పతనమవుతు న్నాయని, మహిళలు, ఆడపిల్లలపై దౌర్జన్యాలు పెరిగేందుకు మద్యపానం ముఖ్య కారణమని, ప్రతిరోజు పత్రికల్లో వస్తున్న వార్తల ద్వారానే తెలుస్తున్న దని, ఊరికో మద్యం దుకాణం ప్రారంభిస్తే కుటుంబాలకు కుటుంబాలు వీధిన పడతాయని చెప్పారు. మహిళల సబలీకరణ అంటూ రాష్ట్ర ప్రభుత్వం చెబుతున్న మాటల్లో అర్థం లేకుండా పోతున్నదని, సంపూర్ణ మద్య నిషేధం





జిల్లాధికారి కార్యాలయం వద్ద ప్రతిఘటన జరుపుతున్న ఏఐడీవైఓ, ఏఐకేకేఎంఎస్ సంఘ సంస్థల కార్యకర్తలు

అమలుపరచాలని, ఒకవైపు మహిళా లోకం రాష్ట్రంలో డిమాండ్ చేస్తుండగా ప్రభుత్వం కొత్తగా వెయ్యి మద్యం దుకాణాలు తెరిచేందుకు కార్యాచరణ ప్రారంభించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రికి రాసిన వినతి పత్రాన్ని జిల్లాధికారి కార్యాలయం అధికారికి అందజేశారు. ఈ సందర్భంలో ఏఐకేకేఎంఎస్ జిల్లాధ్యక్షుడు గోవింద్, ఏఐడీవైఓ జిల్లాధ్యక్షుడు ఎ.పంపాపతిలు ప్రదర్శనకారుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. కార్యదర్శి విజయలక్ష్మి, పదాధికారులు జగదీష్, రాజా, విద్య, గిరిజ, లింగరాజ్ తదితర వందలాది మంది యువతీ, యువకులు, రైతులు ప్రతిఘటనలో పాల్గొన్నారు.

## బాల్య వివాహాన్ని అడ్డుకోవడానికి ఫిర్యాదు చేయని హెచ్‌ఎం పై విచారణ

### ఘటనపై పోలీసులకు,ఉన్నతాధికారులకు రాసివ్వలేదన్నది వాస్తవమే

### విచారణ నివేదికను డీఈవోకు అందజేసిన డీవైఈవో

**వార్త ప్రభావం**

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

గార్లదిన్నె మండలం మర్తాడు హైస్కూల్లోని 9వ తరగతి విద్యార్థినికి బాల్య వివాహం చేస్తున్నారని హెచ్ఎంకి ముందుగానే తెలిసినప్పటికీ అడ్డుకోవడానికి రాతపూర్వకంగా పోలీసులకు, ఉన్నతాధికారులకు తెలియజేయకుండా హెచ్ఎం నిర్లక్ష్యం చేయడంపై ఈనెల 17న వార్త దినపత్రికలో హెచ్ఎం నిర్లక్ష్యంతో ఓ విద్యార్థినికి బాల్య వివాహం అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి విద్యాశాఖ, ఐసిడిఎస్ అధికారులు, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ స్పందించి వేర్వేరుగా విచారణ చేస్తున్నారు. అందులో భాగంగా అనంతపురం డీవైఈవో పద్మప్రియ మంగళవారం సాయంత్రం మర్తాడు హైస్కూల్ హెచ్ఎంని ,బుధవారం గార్లదిన్నె ఎంఈవో-2ను పిలిపించి విచారణ చేసి నివేదికను డీఈవో ఆఫీసులో అందజేసింది. బాల్య వివాహం జరుగుతుందని శనివారం హెచ్ఎంకి తెలిస్తే ఆయన ఐసిడిఎస్, సచివాలయం మహిళా పోలీసుకు, 1098కి, ఎంఆర్‌వోకు సమాచారం ఇచ్చారని, అయితే ఆయన రాతపూర్వకంగా పోలీసు స్టేషన్‌లో ఇవ్వలేదని, కనీసం ఎంఈవో, డీవైఈవో, డీఈవోకు కూడా తెలియజేయకుండ నిర్లక్ష్యం చేశారని డీవైఈవో తెలిపారు. అయితే ఆ హెచ్ఎంపై డీఈవో ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది వేచి చూడాల్సిందే.

**ఘటనపై విచారణకు ఆదేశించిన సిడబ్ల్యూసి ఛైర్ పర్సన్ :** మర్తాడు హైస్కూలో 9వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థినికి ఆదివారం బాల్యవివాహం జరగడంపై గత రెండు రోజులుగా సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ఆరా తీస్తున్నారు. బుధవారం గార్లదిన్నె మండల ఎంఈవో-2, పోలీసులు, పంచాయతీ సెక్రెటరీ, వీఆర్వోలు, సచివాలయం పోలీసు, శింగనమల సిడిపివో, సూపర్‌వైజర్, డిసిపివో, 1098 కో-ఆర్డినేటర్‌లను ఛైర్ పర్సన్ పిలిపించి ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారణ చేశారు. ఈ ఘటనపై మరింత సమగ్రంగా విచారణ చేసి నివేదికను అందజేయాలని గార్లదిన్నె ఎంఆర్‌వోను ఆదేశించారు. ఆ విద్యార్థిని బత్తలపల్లి ఆర్డీటీ సెల్టర్ హోంలో ఉండనని చెబుతుండటంతో ఇంటికి పంపించారు. ఆ విద్యార్థినిని ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆ విద్యార్థి ఏ స్కూల్‌కు వెళ్తానంటే ఆ స్కూల్‌కు పంపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిసింది.

## అగాపే వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి,సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కమలపాడురోడ్డు, రాఘ వేంద్రకాలనీలో వున్న అగాపే వృద్ధాశ్రమంలో బుధ వారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఏలియా (వాటర్ మ్యాన్) అనే వ్యక్తి కుమార్తె 1వవార్డు వాలంటీర్ యెమిమా పుట్టినరోజు సందర్భంగా అగాపే ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్య క్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు బత్తల సొలోమోన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు కనకమ్మ, నయోమి, శారా, బెనర్జీ, స్నేహితులు పుష్ప, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## తేదేపా నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



## వెల్లుట్ల గ్రామంలో పర్యటించిన జిల్లా పశువైద్యాధికారులు

### - పాడి ఆవులకు రక్తనమూనాల సేకరణ



వ్యాధినబారిన పడిన ఆవు నుండి రక్త నమూనాలు సేకరిస్తున్న దృశ్యం

పుట్లూరు, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని వెల్లుట్ల గ్రామంలో బుధవారం జిల్లా పశువైద్యాధికారులు పర్యటించారు. గత 15 రోజులుగా వ్యాధిబారినపడి దాదాపు 35 పాడి ఆవులు మృత్యువాతపడ్డాయి. కాగా వాటికి వైద్యపరీక్షలు నిర్వహించినా కోలు కోలేక పోవడంతో జిల్లా పశువ్యాధి నిర్ధారణా కేంద్రం సహాయ సంచాలకులు రామ చంద్రుడు, సంచాలకులు రమేష్‌రెడ్డి, మండల పశువైద్యాధికారి నాగ సువర్ణ లు గ్రామంలో వ్యాధి సోకిన ఆవుల రక్తం, మూత్రం నమూనాలను సేకరించారు. 1962 వాహనంలో వ్యాధిబారిన ఆవులను తరలించి వైద్యపరీక్షలు అందించారు. పాడి ఆవులకు ధాతులోప నివారణకు మినరల్ మిక్షర్, శుభ్రమైన నీరు, దాణా క్రమం తప్పకుండా వాడితే సమస్యను నివారించేందుకు వీలుంటుందని రైతులకు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఆర్‌బికెల్లో ఉన్న పశువైద్యసిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలియచేశారు.

---

యాడికి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని శ్రీగౌరి శంకర ఆలయం సమీపంలో బుధవారం తేదేపా నాయకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ కేసుల నుండి త్వరగా బయటపడాలని కోరుతూ రాయలచెరువు శివాలయంలో నిర్వహించిన మహా మృత్యుంజయ హోమానికి ముఖ్యఅతిథులుగా తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్య క్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

. ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

